# COVID-19 వ్యాక్సిన్లు మరియు పునరుత్పత్తి ఆరోగ్యం

## తరచుగా అడిగే ప్రశ్నలు

Vaccinate WA
CovidVaccineWA.org

పునరుత్పత్తి ఆరోగ్యం మీద COVID-19 వ్యాక్సిన్ల ప్రభావం ఏవిధంగా ఉంటుందో అనే ఆందోళన ఉండడం మామూలే. Centers for Disease Control and Prevention (CDC, వ్యాధి నియంత్రణ, నివారణా కేంద్రాలు) గర్భం దాల్చాలనుకుంటున్న వారితో, లేదా భవిష్యత్తులో గర్భం దాల్చాలనుకుంటున్న వారితో సహా 6 నెలలు అంతకంటే ఎక్కువ వయసు ఉన్న ప్రతిఒక్కరు COVID-19 వ్యాక్సిన్ తీసుకోవాలని సిఫారసు చేస్తోంది. COVID-19 వ్యాక్సిన్లతో సహా, ఏ వ్యాక్సిన్లు కూడా ప్రస్తుతం లేదా భవిష్యత్తులో సంతానసాఫల్యత సమస్యలకు కారణం కాగలవని చెప్పడానికి ఎలాంటి ఆధారం ప్రస్తుతం అందుబాటులో లేదు.

సంతాన సాఫల్యత విషయంలో గతంలో ఎదురైన సమస్యల కారణంగా, చరిత్రలో వ్యక్తుల రంగు ఆధారంగా ఎదుర్కొన్న వివక్ష మిగిల్చిన గాయాల కారణంగా, లేదా మహిళలు/లింగ మార్పిడి చేయించుకున్న పురుషులు మరియు మహిళలు/నిర్ధారిత లింగం లేని వ్యక్తుల ఆరోగ్య సమస్యలను వైద్య రంగం సర్వసాధారణంగా విస్మరించిన తీరు కారణంగా, ఈ డాక్యుమెంట్‌లో పేర్కొనబడిన అంశాలు చదవడం కొంతమంది పాఠకులకు ఇబ్బందిగా అనిపించవచ్చు.

**COVID-19 వ్యాక్సిన్ మరియు పునరుత్పత్తి ఆరోగ్యం గురించి కొన్ని సర్వసాధారణ ప్రశ్నలకు సమాధానం కోసం క్రింద చూడండి.**

### ప్ర: పిల్లలను కనే నా సామర్థ్యం మీద COVID-19 వ్యాక్సిన్ ప్రభావం చూపిస్తుందా?

**జ:** సెక్స్/లింగంతో సంబంధం లేకుండా COVID-19 వ్యాక్సిన్‌లతో సహా ఏ వ్యాక్సిన్‌వల్ల సంతానోత్పత్తి సమస్యలు వస్తాయని చెప్పడానికి ప్రస్తుతం ఎలాంటి ఆధారాలు లేవు. వ్యాక్సిన్లు కరోనా వైరస్ మీద పోరాడడం కోసం మీ రోగ నిరోధక వ్యవస్థతో కలిసి పనిచేస్తాయే తప్ప, మీ పునరుత్పత్తి అవయవాల మీద పనిచేయవు. COVID-19 వ్యాక్సిన్‌లు పొందిన వారిలోనూ మరియు వ్యాక్సిన్లు తీసుకోని వారిలోనూ గర్భం ధరించే అవకాశాలు ఒకేలా ఉన్నట్లు COVID-19 వ్యాక్సిన్‌లకు సంబంధించి జరిగిన క్లినికల్ ట్రయల్స్‌లోనూ, గర్భం దాల్చడానికి ప్రయత్నిస్తున్న జంటల మీద నిర్వహించిన దీర్ఘకాలిక అధ్యయనంలోనూ తేలింది. COVID-19 వ్యాక్సిన్లు సురక్షితమైనవి, సమర్థవంతమైనవి. Centers for Disease Control and Prevention (CDC), American College of Obstetricians and Gynecologists (ACOG, అమెరికన్ కాలేజ్ ఆఫ్ అబ్‌స్టెట్రీషియన్స్ అండ్ గైనకాలజిస్ట్స్), మరియు Society for Maternal-Fetal Medicine (SMFM, సొసైటీ ఫర్ మెటర్నల్-ఫెటల్ మెడిసిన్) వారు COVID-19 వ్యాక్సిన్‌ను గర్భవతులకు, పాలిచ్చే తల్లులకు లేదా గర్భం ధరించే ఆలోచనలో ఉన్నవారికి సిఫార్సు చేశారు.

COVID వ్యాక్సిన్‌ను ఎందుకు సిఫార్సు చేశారో డాక్టర్ LaSalle ద్వారా తెలుసుకోవడం కోసం ఈ లింక్‌ను సందర్శించండి: సంతానసాఫల్యత మరియు COVID-19 వ్యాక్సిన్లు - YouTube

### ప్ర: వ్యాక్సిన్ కారణంగా నా రుతుచక్రంలో మార్పు వస్తుందా?

**జ:** COVID-19 వ్యాక్సిన్లు తీసుకున్న వారిలో కొంతమంది తాము వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత రుతుస్రావం దీర్ఘకాలం కొనసాగడం, రుతుచక్రాల మధ్యలో తక్కువ విరామాలు లేదా సాధారణం కంటే ఎక్కువ రక్తస్రావం లాంటి మార్పులు తమ రుతుచక్రంలో చోటుచేసుకున్నట్లు నివేదించారు. రుతుస్రావం అవుతున్న వాళ్లకు COVID-19 వ్యాక్సిన్ డోసులు తీసుకున్న సమయంలో వారి రుతుచక్రం కాలవ్యవధి ఒక రోజు కంటే తక్కువ పెరిగినట్లు 2022లో నిర్వహించిన అధ్యయనంలో గుర్తించారు. ఒక-రోజు మార్పు అనేది సాధారణ రుతు చక్రాల మార్పుగానే పరిగణిస్తారు. రుతుచక్రంలో ఈ తాత్కాలిక మార్పులు చోటుచేసుకునే అవకాశమున్నా, **COVID-19 వ్యాక్సిన్లు సంతాన సాఫల్య సమస్యలకు కారణమవుతాయని చెప్పడానికి ఏ ఆధారం లేదు.** మీ రుతుచక్రంలో మార్పు అనేది మీ అండోత్పాదన సమయాన్ని మార్చవచ్చు. సహజ కుటుంబ నియంత్రణ పద్ధతి మరియు రుతుచక్ర సమయాన్ని గుర్తించడం మీద ఆధారపడే ఇతర పద్ధతులు పాటించేవాళ్లకు అండోత్పాదనను సరిగ్గా గుర్తించడం మరియు గర్భాన్ని నివారించడం/ప్లాన్ చేయడం చాలా కష్టంగా మారవచ్చు. మీరుతుచక్రం గురించి చర్చించి కుటుంబ నియంత్రణ గురించి మరింత తెలుసుకోవడం కోసం మీ ప్రొవైడర్‌తో మాట్లాడండి.

### ప్ర: COVID-19 వ్యాక్సిన్ గర్భ నిరోధం మీద ప్రభావం చూపుతుందా?

**జ:** Planned Parenthood ప్రకారం, COVID-19 వ్యాక్సిన్ అనేది గర్భనిరోధం మీద ఎక్కువ లేదా తక్కువ ప్రభావితం చూపిస్తాయనడానికి ఎలాంటి ఆధారాలు లేవు. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత తమ గర్భనిరోధం పని చేయడం ఆగిపోయినట్లుగా వ్యాక్సిన్ తీసుకున్నవాళ్ల దగ్గరి నుండి ప్రస్తుతానికి ఎలాంటి నివేదికలు లేవు. రుతుచక్రంలో మార్పుల గురించిన నివేదికలు ఉన్నప్పటికీ, అది వ్యక్తి గర్భనిరోధం ఎంతబాగా పనిచేస్తుందనే దానీ మీద ప్రభావం చూపదు. దీనివల్ల రుతు చక్రాల, అండోత్పాదన కాల వ్యవధులను గుర్తించడంలో కష్టం ఎదురుకావచ్చు; సంతాన సాఫల్య అవగాహన పద్ధతి లాంటి సహజ గర్భ నిరోధకాన్ని ఉపయోగించేవాళ్లకు తమ అండోత్పాదన ఎప్పుడు జరుగుతోందో తెలుసుకోవడం కష్టంకావచ్చు. వ్యక్తులు తమ అండోత్పాదనను గుర్తించడంలో సహాయపడే ఉపకరణాలు ఉన్నాయి. మీకున్న ఎంపికల గురించి తెలుసుకోవడానికి, మరింత సమాచారం తెలుసుకోవడానికి మీ ప్రొవైడర్‌ను సంప్రదించాల్సిందిగా సిఫార్సు చేస్తున్నారు.

### ప్ర: వ్యాక్సిన్ అనేది వీర్యం మీద ప్రభావం చూపుతుందా మరియు/లేదా నపుంసకత్వానికి కారణమవుతుందా?

**జ:** COVID-19 వ్యాక్సిన్‌లతో సహా ఏ వ్యాక్సిన్‌లూ పునరుత్పత్తి అవయవాల సంబంధిత సమస్యలున్న పురుషులలో సంతాన లేమి లేదా నపుంసకత్వం కలిగిస్తాయనడానికి చెప్పడానికి ప్రస్తుతం ఎలాంటి ఆధారాలు లేవు. ఇటీవల 45 మంది ఆరోగ్యవంతులైన పురుషుల మీద ఒక చిన్న అధ్యయనం నిర్వహించారు. వీళ్లు mRNA COVID-19 వ్యాక్సిన్ తీసుకోవడానికి ముందు, తర్వాత వీరిలో వీర్యం పరిమాణం మరియు కదలిక లాంటి అంశాలను పరిశీలించారు. వ్యాక్సినేషన్ తరువాత, వీర్యానికి సంబంధించిన ఈ అంశాల్లో గణనీయమైన మార్పులేవీ లేవని పరిశోధకులు కనుగొన్నారు. అదే సమయంలో, COVID-19 ఇన్ఫెక్షన్ సోకడం వల్ల పురుషుల్లో 60 రోజుల వరకు సంతాన సాఫల్యత సామర్థ్యం తగ్గివుండవచ్చని ఒక అధ్యయనంలోగుర్తించారు. ఏదైనా అనారోగ్యం వల్ల వచ్చే జ్వరం, అలాగే COVID-19 వల్ల సాధారణంగా వచ్చే జ్వరం కారణంగా స్వల్ప కాలం పాటు వీర్యం ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంది. జ్వరం అనేది COVID-19 వ్యాక్సినేషన్ సంబంధిత దుష్ప్రభావం అయినప్పటికీ, COVID- వ్యాక్సినేషన్ తరువాత వచ్చే జ్వరం కారణంగా వీర్యం ఉత్పత్తి మీద ప్రభావం పడుతుందనడానికి ప్రస్తుతం ఎలాంటి ఆధారం లేదు. మీకు ఇంకా ఏవైనా ఆందోళనలు ఉంటే, మీ ప్రొవైడర్‌తో మాట్లాడండి.

### ప్ర: వ్యాక్సిన్ అనేది IVF (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) చికిత్సలను ప్రభావితం చేస్తుందా?

**జ:** COVID-19 వ్యాక్సిన్ IVF చికిత్సలు చేయించుకుంటున్న వ్యక్తుల్లో ఫలితాల మీద ప్రభావితం చూపిస్తుందని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు. COVID-19 mRNA వ్యాక్సిన్ IVF విజయ శాతాల మీద ఎలాంటి ప్రభావం చూపడం లేదని అధ్యయనాల్లో గుర్తించారు. అండాశయ ఉద్దీపన, అండం నాణ్యత, పిండం అభివృద్ధి లాంటి చికిత్సా ఫలితాల్లో లేదా గర్భధారణ ఫలితాల్లో వ్యాక్సిన్ తీసుకోని రోగులకూ వ్యాక్సిన్ వేసుకున్న రోగులకూ మధ్య గణనీయమైన తేడాలేవీ లేవని ఒక అధ్యయనంలో కనుగొన్నారు. COVID-19 వ్యాక్సిన్‌లనేవి సంతాన సాఫల్యతను ప్రభావితం చేస్తున్నట్టు గానీ, లేదా గర్భం ధరించడంలో కష్టాలు ఎదుర్కొంటున్న వారికి మరింత ఇబ్బంది కలిగిస్తున్నట్లుగా గానీ ఎక్కడా కనుగొనలేదు. ఫ్లూ, టెటానస్ మరియు డిఫ్తీరియా వ్యాక్సిన్ల వంటి అనేక వ్యాక్సిన్లను సాధారణంగా గర్భధారణ సమయంలో మరియు గర్భధారణకు ముందు సురక్షితంగా ఇస్తున్నారు. గర్భం ధరించడానికి ప్రయత్నిస్తున్న వారితో సహా 6 నెలలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ఎవరికైనా COVID-19 వ్యాక్సిన్ సిఫార్సు చేస్తున్నారు.

### ప్ర: కొవిడ్-19 వ్యాక్సిన్ గర్భస్రావాన్ని కలిగిస్తుందా?

**జ:** లేదు, COVID-19 వ్యాక్సిన్లు గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో, ఆ తర్వాత కూడా సురక్షితమైనవి. గర్భస్రావం అయ్యే ప్రమాదాన్ని COVID-19 వ్యాక్సిన్లు పెంచుతాయనేందుకు ఎలాంటి ఆధారం లేదు. COVID-19 కోసం వ్యాక్సిన్లు వేసుకున్న వారిలో గర్భస్రావం ఎక్కువగా ఉన్నట్లు రుజువుకాలేదు.

ప్రజలు అనుకునే దానికన్నా గర్భస్రావం శాతం ఎక్కువగా ఉంటుంది, దాదాపు 10 నుండి 20 శాతం గర్భదారణలు గర్భస్రావానికి దారితీస్తాయి. వ్యాక్సిన్ వేయించుకున్న కొందరిలో గర్భస్రావం కావచ్చు, అయితే, అది టీకాకు సంబంధించినది కాదు- వ్యాక్సిన్ స్థితితో సంబంధం లేకుండా గర్భస్రావాలు జరగవచ్చు. నిజానికి, గర్భధారణ ప్రారంభంలో తీవ్రమైన COVID-19 అంటువ్యాధి వచ్చినవాళ్లలో గర్భస్రావం అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. COVID-19 కోసం వ్యాక్సిన్ వేయించుకోవడం మీకు, మీ బిడ్డకు ఉత్తమ రక్షణగా ఉంటుంది.


#### వనరులు

Centers for Disease Control and Prevention, “COVID-19 Vaccines for People Who Would Like to Have a Baby”. 2022. ఆన్‌లైన్‌లో ఇక్కడ లభ్యమవుతుంది: COVID-19 Vaccines for People Who Would Like to Have a Baby | CDC

American College of Obstetricians and Gynecologists, “COVID-19 Vaccination Considerations for Obstetric-Gynecologic Care”. 2022. ఆన్‌లైన్‌లో ఇక్కడ లభ్యమవుతుంది: COVID-19 Vaccination Considerations for Obstetric–Gynecologic Care | ACOG

World Health Organization, “Questions and Answers: COVID-19 vaccines and pregnancy.” 2022. ఆన్‌లైన్‌లో ఇక్కడ లభ్యమవుతుంది: Questions and Answers: COVID-19 vaccines and pregnancy (who.int)

Mount Sinai, “Large Study Provides Reassurance that COVID-19 Vaccination Does Not Affect Fertility or Early Pregnancy.” 2022. ఆన్‌లైన్‌లో ఇక్కడ లభ్యమవుతుంది: Large Study Provides Reassurance that COVID-19 Vaccination Does Not Affect Fertility or Early Pregnancy | Mount Sinai - New York


***వ్యక్తిగత వైద్య నిర్ణయాల కోసం ఎప్పుడూ మీ విశ్వసనీయ ఆరోగ్య సంరక్షణ నిపుణుని సంప్రదించండి.***


Washington State Department of Health

DOH 825-053 July 2022 Telugu


ఈ పత్రాన్ని మరొక ఆకృతిలో అభ్యర్థించడానికి, 1-800-525-0127 కు సంప్రదించండి. చెవిటితనం ఉన్న వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ పంపండి